www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 94 | ఆదివారం | 15 సెప్టెంబర్, 2024

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681




## కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

- ఇంతకాలం విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి
- అప్రకటిత కర్ఫ్యూల కాలం ముగిసింది
- వారసత్వ రాజకీయాలు కాశ్మీర్‌ను దెబ్బతీసాయి
- కొత్త నాయకత్వంతోనే కాశ్మీర్ అభివృద్ధి
- హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**చండీఘడ్/శ్రీనగర్, సెప్టెంబర్ 14 :** ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. కాశ్మీర్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేపట్టారు. తొలిసారి దోడా జిల్లాలో పర్యటించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని ప్రధాని మోడీ అన్నారు.

.. వివరాలు 4లో

## మజ్లిస్‌కు భయపడుతున్న సీఎం రేవంత్



.. 3లో

- అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు




## ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం రేవంత్

హైదరాబాద్, ప్రజానావ: అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలి. మూసీకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యేలు తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సీఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సీఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సంబంధం : శ్రీధర్‌బాబు

**కరీంనగర్, ప్రజానావ:** బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరు కుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు.

మిగతా 2 లో






## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై దృష్టి

- గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం
- ప్రజావాణిలో గల్ఫ్ కార్మికలు వినతులకు సెల్
- మంత్రి అధ్యక్షతన సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, ప్రజానావ:** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల ఎమ్మెల్యేలు, నేతలతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం

మిగతా 2 లో




- పాడిని హౌస్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

## అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకు పడ్డారు.

.. వివరాలు 3లో



## ఎమ్మెల్యే గాంధీపై కేసు నమోదు

- కౌశిక్ రెడ్డి ఫిర్యాదుతో హత్యాయత్నం కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు

.. 3లో

## ఏకేజీ భవన్‌కు ఏచూరి భౌతిక కాయం



- దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి
- నివాళి అర్పించిన సోనియా తదితర నేతలు

.. వివరాలు 3లో

## మీ దీదీగా వచ్చా..

### ఆందోళన విరమించండి

- వైద్యుల శిబిరానికి నేరుగా వచ్చిన మమత
- వారితో పలు అంశాలపై చర్చించిన సిఎం



.. 2లో

## హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి



.. వివరాలు 2లో

## సలహాదారుగా పోచారం బాధ్యతలు

### అభినందించిన పొన్నం తదితరులు



.. 2లో

## 20న తెలంగాణ కేబినేట్ భేటీ

- వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చకు అవకాశం

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# మోడీ ఇంట్లో కొత్త జీవి

## లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 14 :** మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చింది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూడను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.






# హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైడ్రా చట్టబద్ధత పై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబో తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నార ని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్ర యించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రేడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలి టీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

# ఎమ్మెల్యేలు తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సీఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సీఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సంబంధం : శ్రీధర్ బాబు




(మొదటిపేజీ తరువాయి)

శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొన సాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజే శామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నా మన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదా యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించను న్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్‌లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఆర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బ్జడెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# మీ దీదీగా వచ్చా..

## ఆందోళన విరమించండి

### వైద్యుల శిబిరానికి నేరుగా వచ్చిన మమత

### వారితో పలు అంశాలపై చర్చించిన సీఎం

**కోల్‌కతా,సెప్టెంబర్14:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న జూనియర్ వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈక్రమంలో శనివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడారు. స్వయంగా ఆమె నిరసన శిబిరానికి వెళ్లి.. వైద్యులు తిరిగి విధుల్లో చేరాలని కోరారు. ఈ హత్యాచార ఘటనను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం 'స్వస్థ్ భవన్' ఎదుట జూనియర్ వైద్యులు గత నెల రోజులుగా ఆందోళన సాగిస్తున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం నిరసన శిబిరానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెళ్లారు. ఆమెను చూడగానే 'న్యాయం కావాలి' అంటూ జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో నేనూ విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు. కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నా. భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్ చేసేందుకు వచ్చా. ఇక్కడికి నేను ముఖ్యమంత్రిగా రాలేదు. మీ దీదీగా వచ్చా. నాకు సీఎం పదవి ముఖ్యం కాదు. కానీ, నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడపట్లేదు కదా. బాధితురాలికి న్యాయం జరగాలనే నేనూ కోరుకుంటున్నా' అని మమతా బెనర్జీ అన్నారు. 'ఎండా, వానల్లోనూ మీరు రోడ్లపై ఆందోళన చేస్తుంటే నేను ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నా. మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనం చేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీ కర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దు చేస్తున్నా. దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని సీబీఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే.. చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లో చేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోం' అని మమతా బెనర్జీ కోరారు. అయితే, తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకు రాజీకొచ్చే ప్రసక్తే లేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సీఎం అక్కడినుంచి వెళ్లిపోయారు.

# సలహాదారుగా పోచారం బాధ్యతలు

## అభినందించిన మంత్రి పొన్నం తదితరులు



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి, రాష్ట్రాని రైతే వెన్నుముక... అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని పోచారం కోరారు. వ్యవసాయదారుడు దేశానికి అన్నం పెట్టేవాడని, ఆయనను సరిగ్గా చూసుకుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినా.. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టులు పూర్తి వంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సలహాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# 20న తెలంగాణ కేబినేట్ భేటీ

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై దృష్టి

- గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం
- ప్రజావాణిలో గల్ఫ్ కార్మికలు వినతులకు సెల్
- మంత్రి అధ్యక్షతన సమావేశంలో నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

జరిగింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చనిపోయిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని చర్చించారు. ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో మొత్తం 5 అంశాలపై చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ కార్మికుల కమిటీలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఈ కమిటీలో సభ్యులుగా నియమించాలని.. ఈ మేరకు జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహించడంపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సెప్టెంబర్ 20 నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో కళాశాలలో చదవాలని అనుకునే వారికి వందశాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇచ్చేలా సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు సైతం రూ. 1 లక్ష ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని సూచించింది. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2 , 2014 లేదా ఎప్పటినుంచి తీసుకోవాలనే దానిపై కమిటీలు పలు సూచనలు చేశాయి. గల్ఫ్ లో మృతి చెందిన వేములవాడ నియోజకవర్గానికి చెందిన 2 కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని పలువురు ఎమ్మెల్యేలు సైతం సూచించారు. ఇటీవల సింగపూర్, మలేషియాలలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా.. టీపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్ లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయి. సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకి వస్తాయని కొందరు బదులిచ్చారు. తెలంగాణ లో 150 ట్రెడ్ లైసెన్స్ మన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయి. టాంటం, న్యాక్, సెట్విన్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని, ఇకపై అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటివరకూ గల్ఫ్ కార్మికులు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని ఇక్కడికి రప్పించడానికి 7 రోజులకు పైగా పడుతోందని.. కనీసం 48 గంటల్లో డెడ్ బాడీ వచ్చేలా చూడాలని కోరారు. కేరళ రాష్ట్రంలో దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ ఉందని, వారి పాలసీని అధ్యయనం చేయాలని సమావేశంలో చర్చించారు. కేరళలో గల్ఫ్ కార్మికుల ద్వారా జీడీపీకి చాలా వస్తుందని తెలంగాణలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు.






# ఆధార్ ఉచిత నమోదు 14 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్14** ఆధార్ ఉచిత అప్‌డేట్ అవకాశం మళ్లీ పొడిగించారు. ఉచితంగా ఆధార్ కార్డుల్లోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకూ గడువు పెంచుతున్నట్లు వెల్లడించింది. పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి కేంద్రం ఇచ్చిన గడువు శనివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఉడాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేసింది. దీంతో ఉడాయ్ అధికార వెబ్‌సైట్ లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు. పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు.

# ముంబై నటి జత్వానీ ఫిర్యాదు

## వైకాపా నేత విద్యాసాగర్‌పై కేసు

**విజయవాడ, ప్రజానావ:** ముంబయి నటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, చిత్ర హింసలకు గురి చేశారని తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ముంబయి నటి శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్, మరికొందరిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ముంబయి నటి శనివారం కూడా ఇబ్రహీంపట్నం పీఎస్‌కు వెళ్లి కేసుకు సంబంధించిన వివరాలు అందజేశారు. జత్వానీ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆమెను వేధించిన పోలీసులపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయి. విజయవాడలో పని చేసిన అప్పటి ఏసీపీ హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం. సత్యనారాయణను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. హనుమంతరావు జత్వానీ కేసు తర్వాత బదిలీల్లో భాగంగా కాకినాడ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆమె పోలీసు కస్టడీలో ఉన్న సమయంలో మళ్లీ ప్రత్యేకంగా విజయవాడ వచ్చి ఆమె ఇంటరాగేషన్‌లో కీలక పాత్ర వహించారు. దర్యాప్తు అధికారిగా ఉన్న సీఐ సత్యనారాయణ కేసు పూర్వపరాలు పరిశీలించకుండానే ఉన్నతాధికారులు చెప్పారంటూ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన ఐపీఎస్‌లు సీతారామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధమైంది. నేడో రేపో ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశముందని సమాచారం.



## రూ.54వేల కోట్ల అప్పుల్లో పౌర సరఫరాల శాఖ

**విచారణకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్**

**ఆదిలాబాద్, ప్రజానావ:** పౌరసరఫరాల శాఖలో ధాన్యం కొనుగోలులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రూ.54 వేల కోట్ల అప్పుల్లో పౌరసరఫరాల శాఖ కూరుకుపోయిందన్నారు. ధాన్యం కొనుగోలులో గత ప్రభుత్వం విధానాలనే.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని అందుకే ఆ శాఖ అప్పుల్లో ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలులో జరిగిన అవకతవకలపై గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని, దీనిపై విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో ఐదుగురు వేలందారులు టెండర్లు దక్కించుకున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో రూ.2,230 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అన్న అంశంపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వేలందారులు, మిల్లర్లు, ప్రభుత్వం కుమ్మక్కై భారీగా అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే ఆరోపించారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొన్నం
- రాజకీయాలకు అతీతంగా నిమజ్జనం
- అందరూ శాంతియుతంగా పాల్గొనాలని వినతి



**హైదరాబాద్, ప్రజానావ:** ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా? అని పొన్నం ప్రశ్నించారు. ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి. 16న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం మతపెద్దలు 17న జరుపుకునేలా అంగీకరించారని మంత్రి పొన్నం పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లాస్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా పోలీస్ యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. ఈ వేడుకల్లో మొత్తం 25 వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

- పాడిని హౌస్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఎసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.

# విషాదాంతం బాలుడి అదృశ్యం

**ఖిల్లాగుట్ట ప్రాంతంలో మృతదేహం లభ్యం**

**నిజామాబాద్, ప్రజానావ:** బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో 12 ఏళ్ల బాలుడు అదృశ్యమైన కేసు విషాదాంతమైంది. ఏసీపీ బస్వారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు రాకేశ్(12) అనే బాలుడు మూడు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. దీనిపై బాలుడి తండ్రి లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాల్కొండలోని ఖిల్లాగుట్ట ప్రాంతంలో బాలుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించారు. రాకేశ్ ఈనెల 11న రాత్రి అదే గ్రామానికి చెందిన బండి నరేందర్ అనే యువకుడితో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్లాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీసులు నరేందర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

# గాంధీపై హత్యాయత్నం కేసు

- కౌశిక్ రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు



**హైదరాబాద్, ప్రజానావ:** హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీతోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్‌లను నిందితులుగా చేర్చారు. ఈ నెల 12న కౌశిక్‌రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు అంటూ ఇంటికే పరిమితం చేసిన పోలీసులు.. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ దాక 9 కిలోమీటర్లు మందీమార్బలంతో అరికెపూడి బయల్దేరినా పోలీసులు చూడనట్టే ఉండిపోయారు. భారీ కాన్వాయ్‌తో కౌశిక్ ఇంటికి చేరిన గాంధీ.. తన అరుచరులతో కలిసి ఆయన నివాసంపై దాడికి పాల్పడ్డారు. టమాటాలు, గుడ్లు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. పూల కుండీలను ధ్వంసం చేశారు.కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. కౌశిక్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దాడి, హత్యాయత్నం చేసినట్టు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయగా, తమ విధులకు ఆటంకం కలిగించినట్టు గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు వేర్వేరు ఫిర్యాదులపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అతడి అనుచరులు ఉప్పలపాటి శ్రీకాంత్, బీ గౌతమ్‌గౌడ్, రాంపల్లి వెంకటేశ్, జీ రాములు, నరేశ్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రికగౌడ్, రంగం నాగేందర్‌యాదవ్, డీ వెంకటేశ్ గౌడ్, అశ్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులపై పలు సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారంటూ గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై కేసులు నమోదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన గాంధీ, అతడి అనుచరులపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

# ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు

**ఇంకెంతకాలం ప్రతిష్టంభన కొనసాగిస్తారు**

**సొంత రాష్ట్ర విద్యార్థులను నాన్ లోకల్ చేస్తారా?**

**ప్రభుత్వానికి మాజీ మంత్రి కెటిఆర్ సూటిప్రశ్న**



**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలోఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వైద్య విద్యను అభ్యసించాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటమని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంటే.. తెలంగాణలో మాత్రం ఇంకెంత కాలం ఈ సందిగ్ధమని నిలదీశారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులను ఆగం చేసి.. ఇంకెంత కాలం దీన్ని సాగదీస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్ గా మార్చి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెద్దపీట వేసే జీవో 33 అమలు కోసం కాంగ్రెస్ సర్కారు ఎందుకింత మొండిపట్టు పడుతోందని నిలదీశారు. స్థానికతను నిర్ధారించే విషయాన్ని ప్రభుత్వం ఎందుకింత వివాదాస్పదం చేస్తోందని అడిగారు. రోజురోజుకూ ఇంకా ఎందుకు న్యాయపరమైన చిక్కుల్లోకి నెడుతోందని ప్రశ్నించారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలు కంటున్న వేలాది మంది తల్లిదండ్రుల ఆకాంక్షలను దెబ్బతీసే గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఇకనైనా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### పెంచుకున్నది ఇందుకేనా?

సమైక్య రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే.. స్వరాష్ట్రంలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుని వాటి సంఖ్యను 34కు పెంచుకున్నది ఇందుకేనా అని ప్రశ్నించారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని బీఆర్ఎస్ హయాంలో నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు రాగానే దారుణంగా నీరుగారుస్తోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్లను ఏకంగా 8915కు పెంచుకుని రాష్ట్రాన్ని డాక్టర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దితే, ఆ సమున్నత లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. నాటి కేసీఆర్ విజన్‌కు.. నేటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో గ్రహణం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నీట్ అడ్మిషన్లలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. ఆలిండియా కోటా కింద రెండో రౌండ్‌కు రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతున్నది. కొత్తగా కాలేజీలు మంజూరైన నేపథ్యంలో గడువును పెంచారు. ఇందులో తెలంగాణ నుంచి నాలుగు కాలేజీలు ఉన్నాయి. మహేశ్వరం, మెదక్, కుత్బుల్లాపూర్, యాదాద్రిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఆలిండియా కోటా కింద 28 సీట్లను రిజర్వ్ చేశారు. రెండో రౌండ్‌లో ఈ సీట్లను కూడా జతచేశారు. కానీ రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీట్ల భర్తీ మాత్రం నిలిచిపోయింది. 'స్థానికత'ను నిర్ధారించడంలో ప్రభుత్వం విఫలం కావటం, హడావుడిగా జీవో33ను తీసుకురావటంతో అడ్మిషన్ల పక్రియ న్యాయవివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీంతో సొంత రాష్ట్రంలో వైద్యవిద్య చదవాలన్న వేల మంది విద్యార్థుల కల త్రిశంకుస్వర్గంలో ఊగిసలాడుతున్నది.

# ఏకేజీ భవన్‌కు ఏచూరి భౌతిక కాయం

**దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి**
**నివాళి అర్పించిన సోనియా తదితర నేతలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్14 :** కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయుకురాలు సోనియా గాంధీ, జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగిస్తారు. ఎయిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళులర్పించే కార్యక్రమం కొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు.



# మజ్లిస్‌కు భయపడుతున్న రేవంత్

- అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

4 ఆదివారం 15 సెప్టెంబర్ 2024





# కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

- ఇంతకాలం విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి
- అప్రకటిత కర్ఫ్యూల కాలం ముగిసింది
- వారసత్వ రాజకీయాలు కాశ్మీర్‌ను దెబ్బతీసాయి
- కొత్త నాయకత్వంతోనే కాశ్మీర్ అభివృద్ధి
- హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**చండీఘడ్/శ్రీనగర్, సెప్టెంబర్ 14 :** ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. కాశ్మీర్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేపట్టారు. తొలిసారి దోడా జిల్లాలో పర్యటించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. ఆ తరహా పార్టీలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని దెబ్బతీశాయని విమర్శించారు. ఇకముందు అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు ముగిశాయని చెప్పారు. అలాగే భాజపా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయ-పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి. 2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదన్న సంగతి మీకు తెలిసిందే. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్త నాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్ర స్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి అని మోదీ మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు. ఇదిలా ఉంటే.. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇదిలావుంటే కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానాలోనూ బీజేపీకి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుక్షేత్రలో జరిగిన ర్యాలీలో మోదీ శనివారంనాడు పాల్గొని ప్రసంగించారు. రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.



# ముగింపు దశకు వినాయక చవితి ఉత్సవాలు

## గంగ ఒడికి సిద్ధం అవుతున్న గణపయ్య

**ఖైరతాబాద్, ప్రజానావ:** వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. నిమజ్జనంతో ఈ యేడు ఉత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజుల పాటు పూజలను అందుకున్న గణపయ్య పదో రోజైన అనంత చతుర్దశి రోజున నిమజ్జనంతో గంగమ్మ ఒడిలోకి చేరతాడు. అనంత చతుర్దశి రోజున ప్రజలు గణపతి విగ్రహాన్ని ఎంతో వైభవంగా, సంగీత వాయిద్యాలతో ఊరేగిస్తూ నది దగ్గరకు తీసుకుని వెళ్లి నిమజ్జనం చేస్తారు. అనంతచతుర్దశి కూడా మనకు ఎంతో ప్రముఖమైన రోజు. ఈ రోజున అనంతపద్మనాభ వ్రతం చేస్తారు. ఈ క్రమంలో తెలంగాణలో 17న మంగళవారం నిమజ్జనం జరుగనుంది. గణపతి బప్ప మళ్లీ ఏడాది తమ ఇంటికి తీసుకుని రావాలని ప్రార్థిస్తారు. గణేళిష్ ఉత్సవం భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిధిన ప్రారంభమవుతుంది. ఈ పండుగ భాద్రపద మాసంలోని శుక్ల పక్షం చతుర్దశి తేదీ వరకు కొనసాగుతుంది. ఈ 10 రోజులు వినాయకుడు ఇళ్ళలో, పూజా మండపాలలో కొలువుదీరి పూజలను అందుకుంటాడు. వేద క్యాలెండర్ ప్రకారం అనంత చతుర్దశి తిథి 16 సెప్టెంబర్ మధ్యాహ్నం 03:10 గంటలకు ప్రారంభమవుతుంది. అనంత చతుర్దశి రోజున ఉదయం 6.20 గంటల నుండి 11.44 గంటల వరకు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి ఉదయం 9.23 నుంచి సాయంత్రం 9.28 వరకు శుభ సమయం. ఈ శుభ సమయంలో గజాననుడి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం. గణేళిశుడిని నిమజ్జనం చేయడానికి ముందుగా చెక్క ఆసనాన్ని సిద్ధం చేయండి. దానిపై స్వస్తిక్ గుర్తుని వేసి గంగాజలంతో శుద్ధి చేయండి. పసుపు రంగు వస్త్రాన్ని పరచి దానిపై వినాయక విగ్రహాన్ని ఉంచి.. కొత్త బట్టలు వేసి పసుపు, కుంకుమ అంద్దండి. అనంతరం ఆసనంపై అక్షతలు వేసి గణపతి విగ్రహానికి పూలు, పండ్లు, మోదకం మొదలైన వాటిని సమర్పించండి. బప్పా విగ్రహాన్ని నిమజ్జనం చేసే ముందు పూర్తి నియమ నిబంధలనతో పూజించండి. గణపతి తిరిగి తమ ఇంటికి మళ్ళీ తిరిగి రమ్మనమని ప్రార్థించండి. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి హారతి ఇవ్వండి. ఆ తరువాత గణెళిశ విగ్రహాన్ని ఆచారబద్ధంగా నిమజ్జనం చేయండి. పుజాదికార్యక్రమాల సమయంలో ఏమైనా తెలిసి తెలియక తప్పులు చేస్తే క్షమించమని గణపయ్యను అడగండి. వచ్చే ఏడాది మళ్లీ ఇంటికి రమ్మనమని ప్రార్థించడం ద్వారా ఉత్సవాలు ముగుస్తాయి.

# జీఎస్టీపై హోటల్ యజమాని వ్యాఖ్యలు

- శ్రీనివాసన్ క్షమాపణల వీడియో వైరల్
- బిజెపి తీరుపై మండిపడుతున్న రాజకీయ నేతలు
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ స్టాలిన్
- భయపెట్టి క్షమాపణలు చెప్పించారన్న రాహుల్
- హోటల్ యజమానులకు అన్నామలై క్షమాపణలు



**చెన్నై, సెప్టెంబర్ 14 :** తమిళనాడుకు చెందిన అన్నపూర్ణ హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పిన వీడియోపై ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. కాంగ్రెస్‌తో పాటు తమిళనాడుకు చెందిన ఇండియా కూటమి భాగస్వామ్య పక్షం డీఎంకే సైతం ఈ వీడియోపై బీజేపీని టార్గెట్ చేశాయి. నిర్మలా సీతారామన్ భయపెట్టి క్షమాపణలు చెప్పించుకున్నారంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారంట్' యజమాని శ్రీనివాసన్ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. హోటల్ ఓనర్‌తో క్షమాపణలు చెప్పించడం సిగ్గు చేటని అన్నారు. ఓ సమావేశంలో జీఎస్టీపై మాట్లాడినందుకే అతడితో బలవంతంగా నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పించారని మండిపడ్డారు. ఇది ఎంతో నిరుత్సాహకరమైన చర్య. కేంద్ర మంత్రి స్థాయిలోని వారు అలా చేయడం సిగ్గు చేటు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలు చూస్తూనే ఉన్నారని స్టాలిన్ పేర్కొన్నారు. ఓ హోటల్ యజమానితో క్షమాపణలు చెప్పించుకోవడం సిగ్గుచేటంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీజేపీ సైతం కాంగ్రెస్, డీఎంకేకు కౌంటర్ ఇస్తోంది. శ్రీనివాసన్ స్వచ్ఛందంగా తనకు తానుగా క్షమాపణలు చెప్పారని.. దీనివెనుక ఎలాంటి ఒత్తిడి లేదని బీజేపీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళనాడుతో పాటు దేశ వ్యాప్తంగా నిర్మలా సీతారమన్‌కు హోటల్ యజమాని క్షమాపణలు చెప్పిన వీడియో వైరల్ అవుతోంది. ఇదిలావుంటే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన కోవైలో సెప్టెంబర్ 12న జీఎస్టీపై సందేహాల నివృత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అన్నపూర్ణ హోటల్స్ యజమాని శ్రీనివాసన్ ఈ సమావేశంలో కొన్ని రకాల తినుబండారాలపై విధిస్తున్న జీఎస్టీపై తన అభ్యంతరాలను ఆర్థిక మంత్రికి తెలియజేశారు. స్వీట్స్‌పై 5 శాతం జీఎస్టీ విధిస్తుండగా.. నమ్‌కీన్స్ (హాట్)పై 12 శాతం జీఎస్టీ సబబు కాదన్నారు. అలాగే బన్నుకు జీఎస్టీ లేకపోయినా క్రీమ్ బన్నుకు 18శాతం జీఎస్టీ విధిస్తుండటంతో కొనుగోలుదారులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని.. రకరకాల జీఎస్టీలతో ఒకోసారి బిల్లు వేసే కంప్యూటర్ తికమక పడుతోందని సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రశ్నలకు నిర్మలా సీతారమన్ సమాధానం చెప్పారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాతో వైరల్ అయింది. సమావేశం ముగిసిన తర్వాత శ్రీనివాసన్ నిర్మలా సీతారమన్‌ను కలిసి క్షమాపణలు చెప్పారు. ఓ గదిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ ఉండగా అన్నపూర్ణ హోటల్స్ ఎండీ శ్రీనివాసన్ ఉన్నారు. శ్రీనివాసన్ క్షమాపణలు చెబుతున్న వీడియోను తమిళనాడు బీజేపీ కన్వీనర్ బాలాజీ ఎంఎస్ షేర్ చేశారు. అసభ్యకర మైన ప్రసంగానికి శ్రీనివాసన్ క్షమాపణలు చెప్పారన్న వ్యాఖ్యాన్ని వీడియోతో షేర్ చేశారు. దీనిపై కాంగ్రెస్, డీఎంకే సహా విపక్షాలు బీజేపీని టార్గెట్ చేశాయి. శ్రీనివాసన్‌ను బెదిరించి క్షమాపణలు చెప్పించుకున్నారని ఆరోపించారు. ఓ వ్యక్తి పట్ల బీజేపీ అగౌరవంగా వ్యవహరించిందని, ఆ పార్టీ అహంకారానికి ఇది నిదర్శమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఓ ప్రయివేట్ సంభాషణకు సంబంధించిన వీడియో బయటకు రావడంపై బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షులు అన్నామలై ఎక్స్ వేదికగా క్షమాపణలు కోరారు. బిజెపి తమిళనాడు శాఖ తరపున గౌరవనీయులైన హోటల్స్ యజమాని శ్రీనివాసన్‌కు క్షమాపణలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రయివేట్ సంభాషణను మా కార్యకర్తలు సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై శ్రీనివాసన్‌తో నేరుగా మాట్లాడానని.. ఈ వీడియో బయటకు రావడం పట్ల చింతిస్తునట్లు తెలిపానన్నారు. ఓ వ్యాపారవేత్తగా శ్రీనివాసన్ దేశ ఆర్థిక వృద్ధికి గణనీయమైన తోడ్పాటును అందిస్తున్నారని ప్రశంసించారు. అయితే నిర్మలా సీతారమన్‌కు క్షమాపణలు చెప్పడంపై శ్రీనివాసన్ స్పందించలేదు. బలవంతంగా చెప్పించారా.. లేదంటే ఇష్టపూర్వకంగా చెప్పారా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

## విస్తరిస్తున్న నైరుతి పవనాలు .. ఉత్తరాదిలో పలుచోట్ల భారీ వర్షాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :** దేశంలో నైరుతి రుతుపవనాలు పర్వతాల నుంచి మైదానాల వరకు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నేడు, రేపు కూడా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని గంగా తీరాలలో సెప్టెంబర్ 15 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఇది కాకుండా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, గుజరాత్ అన్ని ఈశాన్య రాష్ట్రాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు మిజోరాం, త్రిపుర, అస్సాం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాల్లో సెప్టెంబరు 14, 15 తేదీల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని కత్రాలోని త్రికూట పర్వతంపై రోజంతా పొగమంచు కారణంగా మా వైష్ణో దేవి వద్దకు హెలికాప్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయినప్పటికీ, బ్యాటరీ కార్, రోప్‌వే సేవలు కొనసాగించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 18 వేల మంది భక్తులు అమ్మవారిని కొలుస్తూ భవనం వైపు బయలుదేరారు. జ్యోతిర్మఠం-మలారి రహదారిని మూసివేయడంతో 47 మంది వ్యక్తులు మార్గమధ్యంలో చిక్కుకుపోయారు. పార్థదీప్‌లో కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ హైవే శుక్రవారం రోజంతా మూసివేయబడింది. సిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో శనివారం వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సిమ్లా హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే పశ్చిమ హిమాలయ రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారులతో సహా 400కి పైగా రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోయింది. బద్రీనాథ్ హైవే కూడా రోజంతా మూసివేయబడింది. కేదార్‌నాథ్ ఫుట్‌పాత్ రెండో రోజు కూడా తెరవలేదు. హిమాచల్‌లోని రెండు జిల్లాల్లో ఆకస్మిక వరదల ప్రమాదం పెరిగింది. అదే సమయంలో మైదాన రాష్ట్రాల్లో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు జలమయమై జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది. ఉత్తరాఖండ్‌లోని కుమావోన్ ప్రాంతంలో వర్షాల కారణంగా పలు ఘటనల్లో ముగ్గురు మహిళలు సహా ఐదుగురు మరణించారు. ఈ మరణాలు లోహాఘాట్, పితోరాఘర్, అల్మోరా, హల్ద్వానీ, సితార్‌గంజ్‌లలో సంభవించాయి. రాష్ట్రంలోని 324 రహదారులు కూడా పర్వతాల నుంచి రాళ్లు, శిథిలాల కారణంగా వివిధ ప్రాంతాల్లో మూసుకు పోయాయి. వీటిలో 185 రోడ్లు కుమావోన్ ప్రాంతంలో ఉన్నాయి. పలు జిల్లాల్లో పాఠశాలలు మూతపడ్డాయి. కార్బెట్ పార్క్‌లో సఫారీ కూడా నిలిపివేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
15 సెప్టెంబర్ 2024


## బెదిరించిన నలుగురిపై కేసు

**వేములవాడ, ప్రజానావ:** అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా చంపుతామని బెదిరించిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేములవాడ సాయి నగర్‌కు చెందిన మెండ శంకరవ్వ అనే మహిళ తనకు డబ్బులు అవసరం ఉండగా చెక్కపల్లి రోడ్డులో తనకు ఉన్న 60 గుంటల వ్యవసాయ భూములో ఒక గుంటను పోగుల శ్రీనివాస్ అనే వ్యక్తికి అమ్మింది. పోగుల శ్రీనివాస్ ఒక గుంట కాకుండా 60 గుంటలు భూమిని తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ముత్యాల రమేశ్ అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ విషయం తెలిసి శంకరవ్వ కోర్టులో కేసు వేయగా, అది తెలుసుకొని కదారి తిరుపతి అనే వ్యక్తి ఆమె వద్దకు వచ్చి చంపుతానని బెదిరించి తన చేత బలవంతంగా సంతకాలు తీసుకొని అతని తమ్ముడు అయిన కదారి మహేందర్ పేరు మీద 60 గుంటల భూమిని డబుల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అందులో ప్లాట్లు చేసి ఇతరులకు అమ్ముతుండగా శంకరవ్వ వెళ్లి ఈ విషయం గురించి నిలదీసింది. నీకు భూమి ఎక్కడిది అని ఆమెను బెదిరించడమే కాకుండా మళ్లీ ఇక్కడికి వస్తే చంపుతానని బెదిరించడంతో శంకరవ్వ వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. శంకరవ్వ ఫిర్యాదు మేరకు పోగుల శ్రీనివాస్, ముత్యాల రమేశ్, కదారి తిరుపతి, కదారి మహేందర్లపై కేసు నమోదు చేసి కదారి తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురిని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

# పోషకాహారం తీసుకోవాలి

● అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ● ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**సిరిసిల్ల, ప్రజానావ:** గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా, గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేపడుతున్న తీరును పరిశీలించారు. ముందుగా పరీక్షల కోసం ఎందరు వచ్చారో ఆరా తీసి, వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. లింగన్నపేట పీ హెచ్ సీ లో ఎందరి పరీక్షలు చేశారో వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. 108 మందికి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేశామని కలెక్టర్ దృష్టికి పీహెచ్‌సీ వైద్యుడు వేణుగోపాల్ రెడ్డి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గర్భంలో బాలింతలు మీ మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పీ హెచ్ సీ ఆవరణ, ల్యాబ్, మందులగది, ఇన్ పేషెంట్ గదులను, అలాగే డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. ముగ్గురికి పరీక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. పీహెచ్‌సీ ఆవరణను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని వైద్యుడికి కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో దవాఖానకు వస్తున్న అందరికీ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వివరించారు. డెంగ్యూ నిర్ధారణ కిట్లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ఏమైనా మందులు, నిర్ధారణ పరీక్షల కిట్లు అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

### తాత్కాలిక రోడ్డు పనుల పరిశీలన

సిద్దిపేట- కామారెడ్డి ప్రధాన రహదారి మార్గం లోని లింగన్నపేట-గంభీరావుపేట మధ్యలో మానేరుపై నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలిక రోడ్డు పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. వాహనదారులకు ఇబ్బంది కాకుండా రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గంభీరావుపేటలోని చెరువును పరిశీలించారు.



## 52 పీహెచ్‌సీల్లో పోషణ అభియాన్

**సిరిసిల్ల, ప్రజానావ:** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.వసంతరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయంతో ఆరేళ్లలోపు పిల్లలతో పాటు కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు రక్త (రక్తహీనత) పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్లు డా.అంజలీన ఆల్ఫ్రెడ్ ఎన్.హెచ్.ఎం, డా. రాజగోపాల్ ప్రోగ్రాం ఆఫీసర్ మలేరియా, ఆర్బీఎస్కే పోగ్రాం ఆఫీసర్ డా. నహీం జాన్ పర్యవేక్షించగా, సీహెచ్ఓ బాలచంద్రం, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమరవాణా చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

● 5 కేజీల 70 గ్రాముల గంజాయి స్వాధీనం, బైక్ సీజ్




**నెల్లికుదురు, ప్రజానావ:**
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనంపై గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని శనివారం ఎస్ఐ రమేశ్ బాబు పట్టుకొని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉదయం 9 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుంచి నెల్లికుదురు మీదుగా తొర్రూరు వైపు ద్విచక్ర వాహనంపై ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్గిరికి చెందిన నరేంద్ర ఖిలా (24), బాపన్ రే (21) గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.1,26,750 విలువ గల 5.70 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే బైక్ను సీజ్ చేసి, నిందితులను కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితులను పట్టుకున్న ఎస్ఐ రమేశ్ బాబు, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.



రాజన్న ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న బావుసాయిపేట శ్రీనివాస్, చర్లపల్లి భానులకు ముఖ్య అర్చకులు పదోన్నతి కలిపిస్తూ ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శనివారం ఈఓ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకురాలు పూజిత, సీనియర్ అసిస్టెంట్ మంద స్వామి, పురాణం వంశీ, నరేశ్, ప్రధాన అర్చకులు ఈశ్వరిగారి సురేశ్ తదితరులు ఉన్నారు. - వేములవాడ, ప్రజానావ

తెలంగాణ స్టేట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రెస్సల్ కమిషన్ మీనా రామనాథన్ శనివారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. అంతకుముందు కోడె మొక్కు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరివెంట ఆలయ పర్యవేక్షకుడు వరి నరసయ్య, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు అశోక్ ఉన్నారు.
- వేములవాడ, ప్రజానావ



అధికారుల పేరుతో సైబర్ నేరగాళ్లు చేసే కాల్స్‌పై

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


- కొత్త నంబర్స్, ఇంటర్నేషనల్ నంబర్స్ నుండి వచ్చే కాల్స్ పట్ల తస్మాత్ జాగ్రత్త
- సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రజానావ:**
పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులమని, ఇతర శాఖల అధికారులమని ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఫేక్ ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, లింక్స్‌పై స్పందించవద్దని సూచించారు. ఇంటర్నేషనల్, కొత్త నెంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీ ఆర్ కాల్స్ వస్తే స్పందించవద్దని, వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ఫోన్ చేయాలన్నారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్‌కు గురికాకుండా పలు జాగ్రత్తలు సూచించారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:-**

- మీకు లాటరి, లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా https://cybercr ime.gov.in/లో ఫిర్యాదు చెయ్యండి.
- చైన్ మార్కెటింగ్ (గొలుసుకట్టు) మోసాలు ,ఏదైనా కంపెనీ పేరుతో ముందుగా మీరు కొంత డబ్బు కట్టి జాయిన్ అవ్వండి ఆ తరువాత అందులో మరో ముగ్గురిని జాయిన్ చేయిస్తే మీకు లైఫ్ లాంగ్ ఇన్‌కాం ఉంటుంది అని చెప్పి మోసం చేస్తారు.
- అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, బెదిరించి డబ్బులు లాగేస్తారు.
- వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే ప్రకటనలను నమ్మకండి.
- తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు.
- మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.
- "ఇంస్టాగ్రామ్" లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా? మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా? తెలుసుకోండి, మోసపోకండి.
- సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు.

## ఖైరతాబాద్ మహా గణనాథుని దర్శించుకున్న ప్రభుత్వ విప్



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖైరతాబాద్‌లో కొలువైన 70అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ప్రభుత్వ విప్‌కు ఆశీర్వచనాలు అందించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుణ్ణి కోరుకున్నట్లు ప్రభుత్వ విప్ చెప్పారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

- భక్తులు, మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తిచేయాలి
- శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, ప్రజానావ:** గణేశ్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పట్టణ పరిధిలోని బీవై నగర్, జేపీ నగర్, పద్మనగర్, సిక్ వాడ ,సంజీవయ్య నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు గణేశ్ మండపాలను ఎస్పీ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తిచేయాలన్నారు. అందరూ తప్పకుండా నిబంధనలు పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదని ఎస్పీ మరోసారి స్పష్టం చేశారు. శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పాటలు పెట్టినా, బాణాసంచా కలుస్తూ ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. మద్యం తాగి శోభాయాత్రలో ఇతరులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు.

### జిల్లాలో 2200 విగ్రహాలు

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకల్లో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభాయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, మొగిలి, సిబ్బంది ఉన్నారు.





## నర్సింగ్ విద్యార్థులకు సౌకర్యవంతంగా

# కళాశాల, వసతి గృహాలు

**ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, ప్రజానావ:** వచ్చే విద్య సంవత్సరంలో ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా కళాశాల, వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాల, వసతి గృహాల ఏర్పాటు ప్రతిపాదిత భవనాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాల కల్పనకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంఐడీసీడీఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ చీఫ్‌ను కలిసిన

# విశ్వ ప్రసాద్ రావు

**ఆసిఫాబాద్, ప్రజానావ:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ గా నూతనంగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు నాయకులతో కలిసి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల అరెస్టు





**ఆసిఫాబాద్, ప్రజానావ:** బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తలపెట్టిన 'చలో జైనూర్' నేపథ్యంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి, ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలను పరామర్శించేందుకు వెళ్తుంటే, పోలీసులు అడ్డుకోవడం, అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, విశాల్ కాంద్రే, బీజేపీ జిల్లా కార్యదర్శి కుందారపు బాలక్రిష్ణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, ఆశీర్వ అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్ గౌడ్ బీజేపీ తిర్యాణి మండల అధ్యక్షులు పులి వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు సప్త శ్రీనివాస్, గేడం సుభాష్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మాటూరి జయరాజ్, రెబ్బెన మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్, బీజేవైఎం రెబ్బెన మండల ప్రధాన కార్యదర్శి బక్క ఆనంద్, అత్రం గోపాల్, తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతులు లేవు




**కాగజ్ నగర్, ప్రజానావ:** ఈ నెల 17న గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, శోభాయాత్రలో డీజేలకు అనుమతులు లేదని, మధ్యాహ్నం 3 గంటలకల్లా శోభాయాత్రను ప్రారంభించాలని కాగజ్‌నగర్ సీఐ శంకరయ్య సూచించారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాయల్ గార్డెన్స్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు. పెద్దవాగు సమీపంలో గల గాంధారి మైసమ్మ ఆలయం వరకు మాత్రమే ప్రైవేట్ వాహనాలకు అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ట్రాక్టర్లలో చిన్న పిల్లలను పెద్దవాగు వరకు తీసుకుని రావద్దని, అలాగే ట్రాక్టర్లకు చేసే డెకోరేషన్ ఎత్తు కూడా ఎక్కువగా ఉండకుండా చూడాలని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను నడపాలని, పోలీసుల సలహాలు సూచనలను పాటించాలని తెలుపారు. ట్రాక్టర్ డ్రైవర్లతో కమిటీ సభ్యులు దురుసుగా ప్రవర్తించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు, భజరంగ్ దళ్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు, రెవెన్యూ అధికారలు, ఎస్ఐ సుధాకర్, రూరల్ ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**కాగజ్ నగర్, ప్రజానావ:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయా హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ తులసిదాస్ రాసిన పద్యాలు ఆలపించి, విద్యార్థులు సమాజానికి చెట్టు వలే ఇతరులకు నీడనిస్తూ సహాయ సహకారాలు అందించేలాగా ఉన్నతంగా ఎదగాలని వివరించారు. హిందీ విభాగ అధిపతి డీ జనార్దన్‌మాట్లాడుతూ హిందీ ప్రాముఖ్యతను వివరించారు. చిత్రలేఖన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**రాజన్న ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం లక్ష్మి గణపతి స్వామి వారిని వివిధ రకాల పండ్లతో అలంకరించారు. నాగిరెడ్డి మండపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద హవనం, హోమం కార్యక్రమాన్ని ఆలయ ప్రధానార్చకులు నమిలకొండ ఉమేశ్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కే. వినోద్ రెడ్డి పాల్గొన్నారు.**

**- వేములవాడ, ప్రజానావ**

## కాగజ్ నగర్ నూతన డీఎస్పీగా రామాంజన్

**కాగజ్ నగర్, ప్రజానావ:** కాగజ్ నగర్ నూతన డీఎస్పీగా రామాంజన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డీఎస్పీ కరుణాకర్ ఆసిఫాబాద్ బదిలీపై వెళ్లగా, హైదరాబాద్ పట్టణం నుంచి రామంజాన్ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## ఎస్సై ని కలిసిన విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు

**రెబ్బెన , ప్రజానావ:** ఇటీవల నూతనంగా ఏర్పడిన రెబ్బెన ఖండ విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు శనివారం ఎస్సై చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోమవారం జరిగే గణేష్ నిమర్జనాన్ని ఎటువంటి మద్యం సేవించకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్, గోసంరక్షక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారి బ్లెస్సికి రాష్ట్రస్థాయి సేవా పురస్కారం

**కోనరావుపేట, ప్రజానావ:** తండ్రి బాటలో తనయ ప్రకృతికి ప్రాణం పోసే బాటలో తండ్రి నడుస్తే తన కూతురు సైతం అదే బాటలో సాగిపోతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు ప్రకృతి బ్లెస్సికి ఏకే తెలుగు మీడియా ముంబై మహారాష్ట్ర వారు 'పుడమికి పచ్చని హారం' ఉత్తమ సేవా పురస్కార ప్రశంస పత్రాన్ని శనివారం ఆన్లైన్ ద్వారా అందజేశారు. ఏకే తెలుగు మీడియా ముంబై వ్యవస్థాపకులు, కంటే అశోక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 11 ఏళ్ల చిన్నారి బ్లెస్సి ప్రకృతి రక్షణ పట్ల బాధ్యతగా తన ఐదో యేట నుంచే ప్రకృతి వైపు అడుగులు వేసింది. భావితరాల జీవికోటికి బంగారు భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆరేళ్లుగా చెట్ల కింద రాలిన విత్తనాలను చిట్టి చేతులతో ఏరుతూ మట్టిని ముద్దాడి విత్తనాలను మట్టి బంతులుగా చేసి తన తండ్రి సహాయంతో అడవుల్లో డ్రోన్ ద్వారా వెదజలిస్తూ ప్రకృతికి ప్రాణం పోయడం, చిన్నారి బ్లెస్సీ పుడమికి ప్రాణం అన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు వేసే అడుగుల్లోనే ఉంటుందని, వారి భవిష్యత్తు తల్లిదండ్రులు నేర్పే క్రమశిక్షణలోనే ఉంటుందన్నారు. 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి భవన్లో బ్లెస్సికి చార్మినార్ ప్రతిమతో రాష్ట్రస్థాయి అవార్డుతో పాటు నగదును అందజేయడం అభినందనీయమన్నారు. ఏకే తెలుగు మీడియా ముంబై తరఫున బ్లెస్సికి పుడమికి పచ్చని హారం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించామన్నారు. బ్లెస్సిని ముంబైలో సైతం సత్కరిస్తామన్నారు.

ఈ సందర్భంగా బ్లెస్సి మాట్లాడుతూ తెలంగాణ, మహారాష్ట్రలో అవార్డులు రావడం ఆనందంగా ఉందని, ఈ అవార్డులు ప్రకృతి పట్ల మరింత బాధ్యతలు పెంచాయన్నారు. బ్లెస్సి తల్లిదండ్రులు ప్రకృతి ప్రకాశ్, మమతలు ఏకే తెలుగు మీడియా ముంబై వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
15 సెప్టెంబర్ 2024




# బంగ్లాను తక్కువగా అంచనా వేయొద్దు

## నాణ్యమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టు సొంతం

**చెన్నై:** సొంత గడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్ టెస్టు సిరీస్ ఆతిథ్య టీమిండియాకు సవాల్ వంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల పాకిస్థాన్‌ను వారి సొంత గడ్డపై చిత్తుగా ఓడించిన బంగ్లాదేశ్‌ను తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదని వారు పేర్కొంటున్నారు. నాణ్యమైన బ్యాటర్లు, బౌలర్లు కలిగిన బంగ్లాదేశ్ ఈ సిరీస్‌లో సంచలనాలు నమోదు చేసినా ఆశ్చర్యం లేదని వారంటున్నారు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు కొదవలేదని దీంతో భారత్ ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను తక్కువ అంచన వేసిన పాకిస్థాన్ అనూహ్య ఓటమి పాలైన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. బంగ్లాదేశ్‌లో మెహదీ హసన్ మిరాజ్, షకిబ్ అల్ హసన్ వంటి ప్రపంచ శ్రేణి ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఎలాంటి స్థితిలోనైనా ప్రత్యర్థి ఆటగాళ్లను కట్టడి చేసే సత్తా వీరికి ఉంది. అంతేగాక లిటన్ దాస్, ముష్ఫికుర్ రహీం వంటి మ్యాచ్ విన్నర్ బ్యాటర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు. ఇలాంటి స్థితిలో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇక టీమిండియా కూడా బంగ్లాదేశ్ సిరీస్ను సవాల్‌గా తీసుకొంటోంది. ఇప్పటికే సీనియర్లు, జూనియర్లు ముమ్మర సాధనలో నిమగ్నమయ్యారు. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పర్యవేక్షణలో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో శిక్షణ కొనసాగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నె మోర్కెల్ కూడా ఆటగాళ్లు సలహాలు, సూచనలు ఇస్తున్నాడు. ఇక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా ఆటగాళ్లకు సలహాలు ఇవ్వడంలో బీజీగా కనిపిస్తున్నాడు. యువ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు కోహ్లి తనవంతు సహకారం అందిస్తున్నాడు. మొత్తం మీద బంగ్లా సిరీస్‌ను టీమిండియా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందనే చెప్పాలి. అయితే సొంత గడ్డపై ఆడుతుండడం భారత్‌కు ఊరట కలిగించే అంశం. అయినా అంతర్జాతీయ క్రికెట్లో సంచలనాలకు మ రో పేరుగా చెప్పుకునే బంగ్లాను ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.



# హాకీ ప్లేయర్ జ్యోతికి సత్కారం

## అభినందించిన శాట్ ఛైర్మన్ కే.శివసేనారెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ:** ఆసియా చాంపియన్‌షిప్‌లో తలపడే భారత సీనియర్ మహిళల హాకీ జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికైన హైదరాబాద్ క్రీడాకారిణి ఈదుల జ్యోతి రెడ్డిని శాట్ ఛైర్మన్ కే.శివసేనారెడ్డి ఘనంగా సత్కరించారు. శనివారం గచ్చిబౌలిలోని ఛైర్మన్ కార్యాలయంలో ఆయన్ని జ్యోతి మర్యాదపూర్వకంగా కలిసింది. ఆసియా చాంపియన్‌షిప్ టీమిండియా క్యాంప్‌కి జ్యోతి ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ జట్టు కెప్టెన్‌గా జాతీయ స్థాయిలో సత్తా చాటిన జ్యోతి, జూనియర్ వరల్ కప్, ఖేలో ఇండియా గేమ్స్‌లో తన ప్రతిభను నిరూపించుకుని, సీనియర్ జట్టులో చోటు దక్కించుకునేందుకు పడుతున్న కష్టాన్ని అభినందించారు. జాతీయ జట్టు తరఫున కూడా రాణించి, రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని జ్యోతికి సూచించారు. శాట్ తరఫున జ్యోతికి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.



# పాక్‌పై భారత్ ఘన విజయం

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

**హులున్‌బుయిర్ (చైనా):** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ లీగ్ దశను అజేయంగా ముగిసింది. శనివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 21 గోల్స్ తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా ఐదో విజయం కావడం విశేషం. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ఇటు భారత్ అటు పాకిస్థాన్ ఆటగాళ్లు దూకుడుగా ఆడుతూ ముందుకు సాగారు. పాకిస్థాన్ 8వ నిమిషంలోనే గోల్ సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అహ్మద్ నదీమ్ ఈ గోల్ సాధించాడు. తర్వాత భారత్ అటాకింగ్ గేమ్‌తో స్కోరును సమం చేసేందుకు ప్రయత్నించింది. 13వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. దీంతో స్కోరు 11తో సమమైంది. ఆ తర్వాత భారత్ మరింత దూకుడుగా ఆడింది. వరుస దాడులతో పాకిస్థాన్‌ను హడలెత్తించింది. ఇదే సమయంలో 19వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ భారత్‌కు రెండో గోల్ సాధించి పెట్టాడు. తర్వాత కూడా భారత్ ఆధిపత్యం చెలాయించింది. ప్రథమార్ధం ముగిసే సమయానికి హర్మన్ సేన 21 ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో కూడా పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. స్కోరును సమం చేసేందుకు పాకిస్థాన్ సర్వం ఒడ్డింది. అయినా పటిష్టమైన భారత డిఫెన్స్‌ను దాటుకుని గోల్స్ సాధించలేక పోయింది. మరోవైపు భారత్‌కు గోల్స్ సాధించే అవకాశాలు లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయింది. కానీ, చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన భారత్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో భారత్ అసాధారణ ఆటను కనబరిచింది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య చైనాపై 30తో విజయం సాధించింది. తర్వాతి మ్యాచ్‌లో 51తో మలేసియాను చిత్తు చేసింది. మలేసియాతో జరిగిన మ్యాచ్‌లో 81తో గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. తర్వాతి మ్యాచ్‌లో పటిష్టమైన దక్షిణ కొరియాను 31 తేడాతో చిత్తు చేసింది. ఇక ఆఖరి మ్యాచ్‌లో దాయాది పాక్‌ను కూడా మట్టికరిపించి లీగ్ దశలో అజేయంగా నిలిచింది. సోమవారం సెమీ ఫైనల్ పోరు జరుగనుంది. కాగా, ఈ టోర్నీలో ఆరు జట్లు పోటీ పడుతున్నాయి. రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న ట్రోఫీలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించాయి.

బంగ్లాదేశ్‌తో పోరు

### టీమిండియాకు తేలికేం కాదు..

చెన్నై: సొంత గడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్ టెస్టు సిరీస్ ఆతిథ్య టీమిండియాకు సవాల్ వంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల పాకిస్థాన్‌ను వారి సొంత గడ్డపై చిత్తుగా ఓడించిన బంగ్లాదేశ్‌ను తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదని వారు పేర్కొంటున్నారు. నాణ్యమైన బ్యాటర్లు, బౌలర్లు కలిగిన బంగ్లాదేశ్ ఈ సిరీస్‌లో సంచలనాలు నమోదు చేసినా ఆశ్చర్యం లేదని వారంటున్నారు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు బంగ్లాదేశ్‌లో కొదవలేదని దీంతో భారత్ ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను తక్కువ అంచన వేసిన పాకిస్థాన్ అనూహ్య ఓటమి పాలైన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. బంగ్లాదేశ్‌లో మెహదీ హసన్ మిరాజ్, షకిబ్ అల్ హసన్ వంటి ప్రపంచ శ్రేణి ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఎలాంటి స్థితిలోనైనా ప్రత్యర్థి ఆటగాళ్లను కట్టడి చేసే సత్తా వీరికి ఉంది. అంతేగాక లిటన్ దాస్, ముష్ఫికుర్ రహీం వంటి మ్యాచ్ విన్నర్ బ్యాటర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు. ఇలాంటి స్థితిలో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇక టీమిండియా కూడా బంగ్లాదేశ్ సిరీస్‌ను సవాల్‌గా తీసుకొంటోంది. ఇప్పటికే సీనియర్లు, జూనియర్లు ముమ్మర సాధనలో నిమగ్నమయ్యారు. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పర్యవేక్షణలో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో శిక్షణ కొనసాగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నె మోర్కెల్ కూడా ఆటగాళ్లు సలహాలు, సూచనలు ఇస్తున్నాడు. ఇక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా ఆటగాళ్లకు సలహాలు ఇవ్వడంలో బీజీగా కనిపిస్తున్నాడు. యువ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు కోహ్లి తనవంతు సహకారం అందిస్తున్నాడు. మొత్తం మీద బంగ్లా సిరీస్‌ను టీమిండియా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందనే చెప్పాలి. అయితే సొంత గడ్డపై ఆడుతుండడం భారత్‌కు అతి పెద్ద ఊరట కలిగించే అంశం. అయినా అంతర్జాతీయ క్రికెట్‌లో సంచలనాలకు మరో పేరుగా చెప్పుకునే బంగ్లాను ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

# ప్రథమ్, తిలక్ శతకాలు

### ఇండియా డీ ముందు భారీ లక్ష్యం

అనంతపురం: దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా డితో జరుగుతున్న రెండో రౌండ్ మ్యాచ్‌లో ఇండియా ఎ మ్యాచ్‌ను శాసించే స్థితికి చేరుకుంది. ప్రత్యర్థి జట్టు



ముందు ఇండియా ఎ 468 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇండియా డి శనివారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే ఇండియా డి టీమ్ మరో 426 పరుగులు చేయాలి. ఓపెనర్ యశ్ దూబె (15), రికి భుయ్ (44) క్రీజులో ఉన్నారు. అంతకుముందు ఇండియా ఎ రెండో ఇన్నింగ్స్‌లో 98 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 380 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది. ఓపెనర్ ప్రథమ్ సింగ్, వన్ డౌన్‌లో వచ్చిన తిలక్ వర్మలు శతకాలతో చెలరేగారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన ప్రథమ్ సింగ్ 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 122 పరుగులు చేశాడు. మరోవైపు సమన్వయంతో బ్యాటింగ్ చేసిన తిలక్ వర్మ 9 ఫోర్లతో 111 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక శశ్వత్ రావత్ ఏడు బౌండరీలతో అజేయంగా 64 పరుగులు చేశాడు. స్కోరు 380 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇండియా ఎ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. కాగా, ఇండియా ఎ తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులు సాధించింది. ఇండియా డి టీమ్ మొదటి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకే కుప్పకూలింది.

### ఆదుకున్న అభిమన్యు..

ఇండియా సితో జరుగుతున్న మరో మ్యాచ్‌లో ఇండియా బి తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 309 పరుగులుచేసింది. ఇక ఇండియా సి తొలి ఇన్నింగ్స్ స్కోరును అందుకోవాలంటే బి టీమ్ మరో 216 పరుగులు చేయాలి. కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ ఒంటరి



పోరాటం చేస్తున్నాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అభిమన్యు 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 143 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. మరో ఓపెనర్ జగదీశన్ (70) తనవంతు పాత్ర పోషించాడు. మిగతా వారు విఫలమయ్యారు. కాగా, ఇండియా సి తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోరును సాధించింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..









# అసభ్యంగా తాకిన వ్యక్తి చెంప ఛెళ్లుమనిపించా

## నటి ఈషా డియోల్ స్వానుభవం

వేధింపులు ఎదురైనప్పుడు మహిళలు తప్పకుండా స్పందించాలని నటి ఈషా దేవోల్ తెలిపారు. తాను ఒకానొక సమయంలో గుర్తు తెలియని వ్యక్తిని కొట్టానని చెప్పారు. ఓ సినిమా ఫంక్షన్‌లో అతడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. 2005లో తెరకెక్కిన 'దాస్' ప్రీమియర్ ఈవెంట్‌లో ఒక సంఘటన చోటుచేసుకుంది. ఆ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పుణెలో ఈవెంట్ నిర్వహించారు. ప్రధాన నటీనటులతో కలిసి నేనూ ఆ కార్యక్రమానికి వెళ్లా. మమ్మల్ని చూసేందుకు జనాలు పెద్దఎత్తున వచ్చారు. చాలామంది బౌన్సర్ల మధ్య ఫంక్షన్ హాల్‌లోకి అడుగుపెడుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి నన్ను అభ్యంతరకర రీతిలో తాకాడు. నాకు చాలా ఇబ్బందిగా అనిపించింది. వెంటనే, అతని చేయి పట్టుకొని గుంపులో నుంచి బయటకు లాగి.. చెంప చెళ్లుమనిపించా. అందరూ షాక్ అయ్యారు. సాధారణంగా నేను సరదాగా ఉండే వ్యక్తిని. ప్రతీ విషయాన్ని ఒక స్థాయి వరకూ అంగీకరిస్తా. నా సహనాన్ని పరీక్షిస్తూ ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే తప్పకుండా రియాక్ట్ అవుతా. నేనే కాదు ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రతి మహిళా స్పందించాలి. శారీరకంగా పురుషులు బలవంతులు కావచ్చు. అంతమాత్రాన స్త్రీలను ఇబ్బందిపెట్టే హక్కు వారికి లేదు' అని ఈషా తెలిపారు. బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర, నటి హేమామాలిని దంపతుల కుమార్తెగా ఈషాదేవోల్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 'కుచ్ తో హై', 'యువ', 'ధూమ్', 'కాల్', 'క్యాష్', 'హైజాక్' వంటి చిత్రాల్లో ఆమె నటించారు.

# హేమ కమిటీ రిపోర్టు చూసి షాకయ్యా

## మహిళల రక్షణకు సరైన సంస్థలు రావాలన్న శ్రద్ధ

ఇండస్ట్రీలో మహిళలపై వేధింపులు ఆగాలంటే పటిష్ఠమైన సంస్థలు రావాలని బాలీవుడ్ నటి శ్రద్ధా శ్రీనాథ్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన సినీ ప్రయాణం గురించి చెప్పారు. అలాగే హేమ కమిటీని ఉద్దేశించి మాట్లాడారు. 'నేను మలయాళ చిత్ర పరిశ్రమలోనూ పనిచేశాను. కానీ, నేనెప్పుడూ వేధింపులు ఎదుర్కోలేదు. సురక్షితంగా ఉన్నాను. పార్టీలకు వెళ్లి ఇంటికి వస్తున్నప్పుడు నా చుట్టూ ఏం జరుగుతుందో గమనించుకుంటూ ఉండేదాన్ని. డ్రైవర్ ఎటు చూస్తున్నాడో ఎప్పుడూ అప్రమత్తతతో వ్యవహరించేదాన్ని. ఎనిమిదేళ్ల వయసు నుంచే అలా జాగ్రత్తగా ఉండడం నేర్చుకున్నా. అందుకే నాకు ఎప్పుడూ పరిశ్రమలో వేధింపులు ఎదురుకాలేదు. ఈ విషయంలో నేను అదృష్టవంతురాలిని. సినిమా సెట్‌లో మహిళలకు సరైన పారిశుధ్య సౌకర్యాలు ఉండవు. అలాంటి కనీస అవసరాలు కచ్చితంగా ఉండేలా చూడాలి. హేమ కమిటీ రిపోర్ట్ చూసి షాకయ్యాను. సమస్యలను ఎదుర్కొంటున్న మహిళలు వాటిని ఎవరితో చర్చించాలో తెలియక ఆగిపోతున్నారు. పరిశ్రమలో మహిళలపై వేధింపులు ఆగాలంటే పటిష్ఠంగా పనిచేసే సంస్థలు రావాలని శ్రద్ధ అభిప్రాయపడ్డారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జస్టిస్ హేమకమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ రిపోర్ట్‌ను ఉద్దేశించి ఇప్పటికే పలువురు నటీనటులు తమ అభిప్రాయాలను బయటపెట్టారు. అన్ని ఇండస్ట్రీల్లోనూ ఇలాంటి ఓ కమిటీని ఏర్పాటుచేయాలని కొందరు నటీనటులు కోరుతున్నారు.

# ముద్దు సీన్లలో నటించడం అంత తేలిక కాదు

## యుద్ధ్రా ఇంటిమేట్ సీన్లపై నటి మాళవికా మోహనన్

'మాస్టర్', 'తంగలాన్' వంటి చిత్రాలతో దక్షిణాది వారికి చేరువైన కేరళ బ్యూటీ మాళవికా మోహనన్ బాలీవుడ్ ప్రేక్షకులనూ అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఆమె కథానాయికగా నటించిన హిందీ మూవీ 'యుధ్రా' తో ఆమె బాలీవుడ్‌లోకి తెరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె పలు ఇంటిమేట్, ముద్దు సన్నివేశాల్లో యాక్ట్ చేశారు. దీనిని ఉద్దేశించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడం అంత సులభం కాదన్నారు. ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించే టప్పుడు ఏ సినిమా సెట్‌లోనైనా ఇంటిమేట్ కో–ఆర్డినేటర్‌ను నియమిస్తున్నారు. నటీనటులు ఇబ్బందిపడకుండా ఆయా సన్నివేశాల్లో ఎలా యాక్ట్ చేయాలో వారు చెబుతుంటారు. అది చాలా మంచి నిర్ణయం. అయితే, మా సెట్‌లో అలాంటి కో–ఆర్డినేటర్స్ ఎవరూ లేరు. 'సాథియా' పాట గురించి చెప్పినప్పుడు సిద్ధాంత్, నేను మొదట కంగారుపడ్డాం. 'దీనిని మనం చేయగలమా' అని సందేహం వ్యక్తంచేశాం. సముద్ర తీరం, అందులోనూ చలి తీవ్రత తట్టుకోలేక.. ఏదో ఒకరకంగా దీనిని పూర్తి చేసేయడం మంచిదని భావించి.. దర్శకుడు చెప్పినవిధంగా చేసేశాం. ఇంటిమేట్, లేదా ముద్దు సన్నివేశాల్లో యాక్ట్ చేయడం అంత సులభం కాదు. నటీనటుల మధ్య మంచి అనుబంధం ఉండాలి. సౌకర్యవంతమైన వాతావరణం ఉండాలని మాళవిక తెలిపారు. యాక్షన్ ఫిల్మ్‌గా 'యుధ్రా' సిద్ధమైంది. శ్రీధర్ రాఘవన్ కథ రాయగా.. రవి ఉద్యావర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా నటించారు. సెప్టెంబర్ 20న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినీప్రియులను ఆకట్టుకున్నాయి. ఇటీవల 'సాథియా' పాట విడుదలైంది. ఈ పాటలో సిద్ధాంత్ – మాళవికపై చిత్రీకరించిన పలు సన్నివేశాలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'యుధ్రా'లో యాక్ట్ చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉ ందని మాళవిక పలు సందర్భాల్లో తెలిపారు. హిందీ ప్రేక్షకులు సైతం తనని ఆదరించాలని కోరుకున్నారు.



# కుందనపు బొమ్మ..

## చాందిని చౌదరి

షార్ట్ ఫిలిమ్స్ నుంచి చాలా మంది వెండి తెరకు పరిచయం అయ్యారు. వారిలో చాందిని చౌదరి ఒకరు. ఈ ముద్దుగుమ్మ తన అందం అభినయం తో ఆకట్టుకుంది. యంగ్ హీరో రాజ్ తరుణ్ తో కలిసి చాందిని చౌదరి చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది ఈ చిన్న ది. ఇక ఇండస్ట్రీలోకి కేటుగా డు తో ప్రవేశిం చింది ఈ అమ్మడు.ఆ తర్వాత వరుసగా లు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు వరుసగా లు చేస్తూ ప్రేక్ష కులను మెప్పిస్తుంది ఈ చిన్నది. అయితే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. నటనకు ప్రదాన్యత ఉన్న లను ఎంచుకుంటూ లు చేస్తోంది ఈ అమ్మడు. సుహాస్ హీరోగా నటించిన కలర్ ఫోటో తో ప్రేక్షకులను మెప్పించింది. కలర్ ఫోటో లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక రీసెంట్ గా గామి అనే తో ప్రేక్షకులను మెప్పించింది. ఇటీవల మ్యూజిక్ షాప్ మూర్తి అనే చేసింది. కానీ ఈ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.



# శ్రియా

## ఈజ్ బ్యాక్..

మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, విజయ్ దళపతి, సూర్య, అజిత్ వంటి స్టార్ హీరోల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. ఆ తర్వాత కొన్నాళ్లపాటు లకు దూరమ-య్యింది. పెళ్లి తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. కొన్ని నెలలుగా తెలుగులో పలు చిత్రాల్లో సహాయ పాత్రలు పోషించింది శ్రియా. అయితే తాజాగా ఈ అమ్మడు హీరోయిన్ ఛాన్స్ అందుకుందట. కోలీవుడ్ సూర్య సరసన ఈ బ్యూటీకి ఆఫర్ వచ్చినట్లు టాక్ నడుస్తుంది. సూర్య 44వ చిత్రంలో శ్రియాను కథానాయికగా ఎంపిక చేశారని టాక్ వినిపిస్తుంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ షూటింగ్ జరుపుకుంటుంది. నిజానికి ఈ లో హీరోయిన్ గా పూజా హెగ్డేను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు శ్రియాను కూడా కథానాయికగానే సెలక్ట్ చేశారంటూ టాక్ నడుస్తుంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657